ప్రశాంతంగా పోలింగ్





ఖమ్మంరూరల్: పెదతండా పోలింగ్ కేంద్రంలో ఓటర్లు(ఇన్‌సెట్) ఓటు వేసిన ఇంక్ చూపిస్తున్న యువతులు



ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాల వద్ద బందోబస్తు



ఓటు వేయడానికి వచ్చిన అంధులు





ఫారెస్ట్ కార్యాలయంలో ఓటర్లు (ఇన్‌సెట్) కూతురితో కలిసి ఓటు వేసేందుకు వచ్చిన తల్లి



వృద్ధున్ని తీసుకెళ్తున్న వలంటీర్లు



సమయం ముగియడంతో గేటు వేస్తున్న పోలీసులు



వీవీ ప్యాట్స్, ఈవీఎంలకు సీల్ వేస్తున్న సిబ్బంది



ఓటు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే చంద్రావతి



ఓటు వేసిన సీపీఎం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు



ఓటు హక్కు వినియోగించుకున్న ఎర్ర శ్రీకాంత్ దంపతులు



మండల కేంద్రమైన రఘునాథపాలెంలో



గోపాలపురం పోలింగ్ కేంద్రంలో వైద్య శిబిరం..



సెల్ఫీస్టాండ్‌లో..



కామేపల్లిలో ఓటర్లకు అభివాదం చేస్తున్న ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ



కూసుమంచి: చేగొమ్మ పోలింగ్ కేంద్రంలో పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి



నేలకొండపల్లి: ఓటు వేసిన స్వతంత్ర అభ్యర్థి పసుమర్తి శ్రీనివాస్



జీళ్లచెరువులో ఓటు వేసేందుకు వస్తున్న మహిళలు



నేలపట్లలో వృద్ధుడిని మంచంపై పోలింగ్ కేంద్రానికి తీసుకొస్తున్న దృశ్యం



తిరుమలాయపాలెం: పిండిప్రోలులో...



ఖమ్మంగాంధీచౌక్: రాజేంద్రనగర్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో సమయం దాటాక ఓటరును అడ్డుకుంటున్న పోలీసులు

- వలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు..
- రాత్రి వరకూ కొనసాగిన పోలింగ్
- అక్కడక్కడ స్వల్ప ఘర్షణలు
- కట్టుదిట్టంగా పోలీసుల బందోబస్తు

ఖమ్మంరూరల్: పాలేరు నియోజకవర్గంలో గురువారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఓటింగ్ ముగిసే సమయానికి 90.28శాతం పోలింగ్ శాతం నమోదైంది. నియోజకవర్గంలోని వరంగల్ క్రాస్‌రోడ్, తిరుమలాయపాలెం మహ్మదాపురంలలో రాత్రి 7:30 గంటల వరకు పోలింగ్ కొనసాగడంతో అనంతరం పోలింగ్ శాతం పెరిగింది.

నేలకొండపల్లి: మండలంలో సాయంత్రం 6.30 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీజేపీ అభ్యర్థి నున్నా రవికుమార్, బీఎస్పీ అభ్యర్థి అల్లిక వెంకటేశ్వరరావు పరిశీలించారు. మండలంలోని నాచేపల్లి 267 పోలింగ్ బూత్‌లో దాదాపు అరగంట పాటు సాంకేతిక కారణాల వలన మొరాయించింది. మోటాపురంలో బీజేపీ అభ్యర్థి రవికుమార్ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు.

కూసుమంచి: మండలంలో అక్కడక్కడ ఘర్షణల మినహా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. మండలంలో 85 శాతం పోలింగ్ నమోదు అయింది. ఉదయం 6.30 గంటల నుండే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకోగా క్రమంగా పోలింగ్ శాతం పెరిగింది. మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్, సీపీఎం, బీఎస్పీ పార్టీల అభ్యర్థులు కందాళ ఉపేందర్‌రెడ్డి, తమ్మినేని వీరభద్రం, అల్లిక వెంకటేశ్వరరావు సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. చేగొమ్మలో ఈవీఎం మొరాయించటంతో రాత్రి వరకు పోలింగ్ కొనసాగింది.

తిరుమలాయపాలెం: మండలంలోని పైనంపల్లి, బీరోలు, మహ్మదాపురం, తిరుమలాయపాలెం గ్రామాలలో రాత్రి 7.30 గంటల వరకు కొనసాగగా హైదర్‌సాయిపేట, పడమటితండా, మహ్మదాపురం పోలింగ్ బూత్‌లలో రాత్రి 8.30 వరకు పోలింగ్ కొనసాగింది. పిండిప్రోలులో ఎమ్మెల్సీ తాత మధుసూధన్ తన ఓటు హక్కుని వినయోగించుకున్నారు.

కామేపల్లి: మండలంలో పలు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడంతో కొద్దిసేపు ఓటింగ్‌కు అంతరాయం కలిగింది. దీంతో రాత్రి వరకు ఓటు వేసేందుకు ఓటర్లు క్యూ లైన్‌లోనే ఉన్నారు. ఆయా గ్రామాల్లో సీఐ తిరుపతిరెడ్డి,ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యాన పోలీసు బందోబస్తు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియనాయక్, బీజేపీ అభ్యర్థి ధరావత్ రవీందర్‌నాయక్, సీపీఎం అభ్యర్థి దుగ్గి కృష్ణ పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.

రఘునాథపాలెం: రఘునాథపాలెం మండలంలో రాత్రి వరకు పోలింగ్ కొనసాగింది. ఓటర్లు అధిక సంఖ్యలో రావడంతోపాటు, వీవీపాలెం పోలింగ్ బూత్‌ల్లో పోలింగ్ ప్రక్రియ జాప్యంగా సాగడంతో రాత్రి 8.30 వరకు సాగినట్లు పార్టీల ఎజెంట్లు తెలిపారు. పువ్వాడ నగర్‌లో ఒకే పోలింగ్ బూత్ ఇరుకుగా ఉన్న డబుల్ బెడ్రూం సముదాయంలో ఏర్పాటు చేయడంతో రాత్రి 7 గంటల వరకు సాగింది. కొంతమంది ఓటర్లు పోలింగ్ జాప్యం జరుతుండటంతో క్యూల్లో నిలబడలేక ఇతర ప్రాంతాల్లో నివాసం ఉండే వారు వెనుతిరిగి వెళ్లిపోయారు. .మండలంలో చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్ ముగిచినట్లు సీఐ శ్రీధర్ తెలిపారు. మండలంలోని బూడిదంపాడులో 11 నెంబర్ బూత్‌లోని ఈవిఎం మొరాయించడంతో మరో ఈవీఎంను ఏర్పాటు చేసి పోలింగ్ కొనసాగించారు.

క్లుప్తంగా

కాసేపు నిలిచిన పోలింగ్

ఖమ్మంక్రైం: నగరంలోని త్రీటౌన్ ప్రాంతంలో రాజేంద్రనగర్ పాఠశాలలో ఉన్న 326వ పోలింగ్ కేంద్రంలో 20 నిముషాల పాటు పోలింగ్‌ను ఆపివేశారు. క్యూలో నిలబడిన ఓటరు బూత్‌లో వాంతులు చేసుకోవడంతో ఒక్కసారిగా బూత్ అంతా దుర్గంధం వెదజల్లింది. దీంతో పోలింగ్ కేంద్రంలో ఉన్న సిబ్బంది దానిని శుభ్రపరచి అనంతరం పోలింగ్‌ను పునరుద్ధరించారు. ఈ విషయాన్ని వారు జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేశారు.

ఊర్ల నుండి తరలివచ్చి..



హైదరాబాద్ నుంచి ఓటు హక్కు వినియోగం కోసం తరలివచ్చిన ఓటర్లు

ఖమ్మంఅర్బన్: చదువులు, ఉద్యోగాల కోసం ఇతర పట్టణాల్లో, నగరాల్లో నివాసం ఉండే అనేక మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ఓటు హక్కులను వినియోగించుకున్నారు. విద్యార్థులు, ప్రభుత్వ, ప్రవేటు రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు తమకు ఓట్లు ఉన్న స్వగ్రామాలకు కుటుంబసమేతంగా తరలి వచ్చి తమ ఓటు హక్కులను వినియోగించుకున్నారు.

ఓటేసిన ఆనందంలో..



ఓటు వేసిన తర్వాత పోలింగ్ కేంద్రం వద్ద సెల్ఫీ దిగుతున్న కుటుంబ సభ్యులు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో ఓటేసేందుకు ఓటర్లు బారులుతీరారు. కొంత మంది ఓటు వేసిన తర్వాత సెల్ఫీలు దిగి ఆనందాన్ని వ్యక్తం చేశారు. మరి కొంత మంది వెలి చుక్కను చూపిస్తు సంతోషించారు.

పోలింగ్ సరళి పరిశీలించిన పువ్వాడ



పోలింగ్ బూత్‌లో పరిశీలిస్తున్న పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంఅర్బన్,రఘునాథపాలెం: ఖమ్మం నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల్లో పోలింగ్ సరళిని గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నగరంలోని, రఘునాథపాలెంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులను, పోలింగ్ ఏజెంట్లును కలిసి వివరాలు తెలుసుకున్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	యానిమల్
వినోద	యానిమల్
సాయిరాం	సౌండ్‌పార్టీ
ఆదిత్య	ఆదికేశవ
శ్రీనివాస	కాలింగ్ సహస్ర

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	30	బచ్చలికూర	3
వంకాయ	40		10
బెండకాయ	36	పాలకూర	3
పచ్చిమిర్చి	30		20
కాకర	36	చుక్కకూర	3
బోడ కాకర	100		20
బీర	50	తోటకూర	3
దొండ	34		10
పొట్లకాయ	30	గోంగూర	2
చిక్కుడు	56		10
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	18		10
క్యాలీఫ్లవర్	25	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		30
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	46		20
క్యాప్సికం	40	-ఖమ్మం వ్యవసాయం	

మేం..తొలిసారిగా..

ప్రజాస్వామ్య పరిరక్షణకు మేము సైతం అంటూ యువత పలువురు ఓటేశారు. చదువులకోసం పలు ప్రాంతాల్లో ఉంటున్న వారు స్వస్థలాలకు వచ్చి ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఈ మేరకు ఓటేసేందుకు ఆసక్తి చూపారు. ఓటుహక్కు విలువ తెలుసుకున్నామని, సరైన వారిని ఎన్నుకుని సద్వినియోగం చేసుకున్నామన్నారు. ఈ మేరకు తొలిసారి ఓటేసిన పలువురి అభిప్రాయాలు వారి మాటల్లోనే..

– సాక్షి నెట్‌వర్క్



తొలిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువతులు

హైదరాబాద్ నుంచి వచ్చా



హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ చదువుతున్నాను. తొలిసారి ఓటు హక్కు రావడంతో ఖమ్మం వచ్చి ఓటు వినియోగించుకున్నా. చేతివేలిపై ఓటు వేసిన తర్వాత పెట్టిన సిరా చుక్క అంటించడం కొత్తగా ఉంది.

– మిట్టుకోల చైతన్య, ఖమ్మం

మా నమ్మకం నిలబెడతారని ఆశ..



తొలి ఓటు వేసినప్పుడు చెప్పలేని ఆనందంగా ఉంది. నా ఓటును ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకుని యువతకు, ఉపాధి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే వారిని ఎన్నుకునేందుకు ఓటు వేశాను. మా నమ్మకం నిలబెడతారని ఆశిస్తున్నా.

– కె.సాయి, సింగారెడ్డిపాలెం, నేలకొండపల్లి

స్వేచ్ఛగా వినియోగించుకున్నా..



మొదటిసారి ఓటు హక్కు వచ్చింది. హైదరాబాద్ నుంచి ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చా. ఓటు ఎంతో ప్రాధాన్యమైంది. పోలింగ్ కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకపోవడంతో స్వేచ్ఛగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నా.

– ఆంగోత్ నిఖిత, కామేపల్లి



సిరాచుక్క చూపిస్తున్న యువతులు

వైజాగ్ నుంచి వచ్చా



మొదటిసారి ఓటు రావడం సంతోషంగా ఉంది. ఓటు హక్కును వినియోగించుకునేందుకు వైజాగ్ నుంచి పండితాపురం వచ్చా. క్యూ లైన్‌లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకోవడం కొత్తఅనుభూతి ఇచ్చింది. ప్రజాసేవ చేసే అభ్యర్థికే ఓటు వేశా.

– రాయల చరణ్, పండితాపురం

సంతోషంగా ఉంది



ఓటు హక్కు వచ్చిన తర్వాత తొలిసారి ఓటు వేశాను. ఓటు వేయడం చాలా సంతోషంగా ఉంది. ఓటు నమోదు అయింది లేనిది కూడా వీవీప్యాట్ ద్వారా చూసుకున్నాను. ఓటు హక్కు రాగానే మా నాయకుడిని ఎన్నుకునేందుకు అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉంది.

– నాగలక్ష్మి, ఖమ్మం

ఆసక్తి చూపించాం..



తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోవడం సంతోషంగా ఉంది. ఈ సారి యువత ఎక్కువగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారు. మా యువత ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆసక్తి చూపించాం. మా నాయకుడిని ఎన్నుకునే అవకాశం సద్వినియోగం చేసుకున్నాం.

– లాల్‌బాషా, ఖమ్మం

సేవచేసే వారికే..



కొత్తగా వచ్చిన ఓటు హక్కు వినియోగించుకోవటం ఎంతో ఆనందంగా ఉంది. ఓటు హక్కుతతో ప్రజలకు సేవ చేసేవారినే ఎన్నుకోవాలి. అలంటి వారికే నా మొదటి ఓటు వేశా. తొలిసారి ఓటు వేయడం ఆనందంగా ఉంది.

– అనిత్ శేషు కుమార్, ఖమ్మం

తొలిఓటు ప్రజాస్వామ్యానికే..



తొలి ఓటు ప్రజాస్వామ్యంకు మంచి జరిగే వారిని ఎన్నుకోవాలని అనుకుని ఓటు వేశా. చాలా సంతోషంగా అనిపించింది. అభివృద్ధి చేయగల సమర్థత ఉన్న నాయకుడు, ప్రజల కోసం పని చేసే వ్యక్తిత్వం ఉన్న వారికి ఓటు వేశాను. చాలా సంతోషంగా ఉంది.

– పి.సౌమ్య, నేలకొండపల్లి.

ఓటు ఎంతో విలువైంది



ఓటు హక్కు అనే ఆయుధం ద్వారా మంచి వ్యక్తులను ఎన్నుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవచ్చు. ప్రస్తుతం డబ్బు రాజకీయాలు నడుస్తున్నాయి. ప్రజాసేవ కోసం యువత రాజకీయాల్లో వచ్చి మంచి చేసేందుకు వస్తే వారిని ఆదరించే అవకాశం ఉంది.

– చిరసవాడ సుధీర్‌సాయి, తిరుమలాయపాలెం

ఓటింగ్‌లో అందరం పాల్గొన్నాం..



ఓటింగ్‌లో నేను, మా ఊరి యూత్ అంతా పాల్గొన్నాం. యువతకు మేలు చేసే ప్రభుత్వాన్ని గుర్తించి ఓటు వేశాం. మొదటిసారి కొందరం ఓటు వేయటం కూడా ఆనందంగా ఉంది.

– దేవులపల్లి అభిరామ్, కూసుమంచి

ఓటు హక్కు విలువ తెలుసుకున్నాను



నాకు ఈ సంవత్సరమే ఓటు హక్కు వచ్చింది. ఓటు హక్కు వినియోగించుకోవటం కొత్త అనుభూతిని ఇచ్చింది. ఓటు హక్కు విలువ కూడా తెలుసుకున్నాను. ఓటును సద్వినియోగం చేసుకున్నారు.

– గుగ్గిళ్ల ప్రణతి, కూసుమంచి

సంకట హర చతుర్దశి అభిషేక పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

ఖమ్మం అర్బన్: నగరంలోని 10వ డివిజన్ ఇందిరానగర్ జంక్షన్‌లోని బాలగణపతి దేవాలయంలో గురువారం సంకట హర చతుర్ధశి అభిషేకం పూజలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకుడు గిరి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. దేవాలయ అధ్యక్షుడు కార్యదర్శి భాజిని వీరయ్య, తిరుపతిరావు, చింతనిప్పు రాంబాబు, భారతి దంపతుల ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందించారు. దేవాలయ చుట్టు పక్కల కాలనీల్లోని భక్తులు అధిక పూజల్లో పాల్గొన్నారు.

పుష్పగుచ్ఛం అందించి.. స్వాగతం..



పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధికారులు

కామేపల్లి: మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రానికి మొదటిసారి ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన యువతికి అధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.